# పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండండి





వేంసూరు: పల్లెవాడలో మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య, తల్లాడ: మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, కల్లూరు: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న సండ్ర తనయులు భార్గవ్, తేజ

వేంసూరు, నవంబర్ 26: మీ అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధిలో ఏ విధంగా ప్రజల కోసం పనిచేస్తున్నాను మీ అందరికి తెలుసు, పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించి అండగా ఉంటే మరింత అభివృద్ధి చేస్తామని సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంటకవీరయ్య అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పల్లెవాడ, రాజుగూడెం, చోడవరం, చోడవరంతండా, ఎర్రగుంటపాడు, బీమవరం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో సండ్రకు మహిళలు, యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి గల్లీకి సీసీరోడ్లు వచ్చాయని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ కింద తాగునీరు అందుతుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.15 వేలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, భూమిలేని ప్రతి పేదవాడికి కేసీఆర్ బీమా కింద రూ.5 లక్షలు, ఆసరా రూ.5 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రిస్మస్ లోపు దళితులందరికీ దళితబంధు అమలు చేసి తీరుతామన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని దీవించి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించానలి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాలా వెంకటరెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, సీడీసీ డైరెక్టర్ పుచ్చకాయల శంకర్‌రెడ్డి, సర్పంచ్ నాయుడు రమాదేవి, కృష్ణకుమారి, గరిగంటి మౌనిక, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో..**

సత్తుపల్లి, నవంబర్ 26: సత్తుపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ ఆదివారం పట్టణంలోని 8, 15 వార్డుల్లో కౌన్సిలర్లు షేక్ చాంద్‌పాషా, వీరపనేని రాధిక




వేంసూరు: సండ్రతో మేముసైతం అంటున్న చిన్నారులు, సత్తుపల్లి: 15వ వార్డులో కౌన్సిలర్ వీరపనేని రాధిక

ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టో, మోడల్ ఈవీఎంలను ఇంటింటికి తీసుకువెళ్లి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సండ్రకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు తడికమళ్ల ప్రకాశ్‌రావు, జిమ్మి, మదీనాబాషా, రాధిక పాల్గొన్నారు.

**కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం..**
**ఎంపీ బండి పార్థసారథిరెడ్డి**

తల్లాడ, నవంబర్26: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నదని ఎంపీ బండి పార్థసారథిరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని అన్నారుగూడెంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ నాయకులు కొండూరి సుధాకర్, డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. న్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు చేరేలా చూడటంతో ఆయన ఓర్పు ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, దిరిశాల దాసురావు, దొడ్డా చిన్నశ్రీను, మారెళ్ల దేవేందర్, గొడ్ల ప్రభాకర్, ఇస్నేపల్లి పిచ్చయ్య, పాల్గొన్నారు.

**వేంసూరులో..**

వేంసూరు, నవంబర్ 26: సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ఇంటింటికెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వేంసూరు అంబేద్కర్‌నగర్‌లో సండ్ర గెలుపు కాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మారోజు సురేశ్, రామాల మోహన్‌రావు, సింగ్ పుల్లారావు, గంట శరత్, యాకోబు, శీలం పృథ్వీరాజ్, మారోజు భరత్, నక్క రాజేంద్ర, యాదాల రాజా పాల్గొన్నారు.

**పెనుబల్లిలో..**

పెనుబల్లి, నవంబర్ 26: సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంటకవీరయ్య గెలుపు కోరుతూ మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

**తల్లాడ మండలంలో..**

తల్లాడ, నవంబర్ 26: సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. కుర్నవల్లిలో సర్పంచ్ అయిలూరి లక్ష్మి, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, బిల్లుపాడులో ఎంపీటీసీ రుద్రాక్షల బ్రహ్మం, కలకొడిమలో జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, రామానుజవరంలో శీలం కోటారెడ్డి, తల్లాడలో దూపాటి భద్రరాజు, జీవీఆర్, దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకే ఓటు వేసి సండ్రను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో అయిలూరి శివారెడ్డి, పోతురాజు వెంకటయ్య, దూపాటి నరేష్‌రాజు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, దిరిశాల దాసురావు, ఆదూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**కల్లూరులో ప్రత్యేక ప్రార్థనలు**

కల్లూరు, నవంబర్ 26: మండలంలోని పలు చర్చిల్లో ఆదివారం సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయం కోసం సండ్ర తనయులు భార్గవ్, తేజ, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నందిగామ ప్రసాద్, బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, కర్నాటి జయబాబురెడ్డి, ఉబ్బన వేణుబాబు, రాజశేఖర్, నాగేశ్వరరావు, బొడ్డెయ్య, పలు చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి 30 కుటుంబాలు..**

సత్తుపల్లి రూరల్, నవంబర్ 26: మండలంలోని చెరుకుపల్లి పంచాయతీ జగనాథపురంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి సండ్ర నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కూసంపూడి రామారావు, సర్పంచ్ ఇర్పా లలిత, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావు, వాడే కృష్ణ పాల్గొన్నారు.






పెనుబల్లి: వీఎం బంజరలో బీఆర్‌ఎస్ నాయకులు, తల్లాడ: కుర్నవల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, వేంసూరులో .. సత్తుపల్లి రూరల్: బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# ఎన్నికలకు సర్వం సిద్ధం..

సత్తుపల్లి, నవంబర్ 26: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి తెలిపారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ సమయం దగ్గరపడుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ పార్టీల నాయకులు డబ్బు, మద్యం పంపిణీ చేయొద్దన్నారు. 24 గంటలూ ఫ్లయింగ్ స్క్వాడ్ తిరుగుతుందని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వెంటనే అరెస్టు చేసే ఆర్డర్స్ కూడా జారీ చేశామన్నారు. డ్యూటీలో ఉన్న సిబ్బంది హెడ్‌క్వార్టర్స్ దాటి ఎటూ వెళ్లడానికి అవకాశంలేదని, వారికి కేటాయించిన స్థలాల్లోనే డ్యూటీ చేయాలన్నారు. శనివారం జరిగిన ఓపీవో ట్రైనింగ్‌లో మిస్ అయిన ఉద్యోగులు ఈ నెల 29న జ్యోతి నిలయంలో జరిగే ఈవీఎంల పంపిణీ కార్యక్రమానికి హాజరై పోలింగ్ బూత్‌లకు వెళ్లాలన్నారు. ఇప్పటికే మాక్ పోలింగ్ కూడా అభ్యర్థుల సమక్షంలో పూర్తిచేశామన్నారు. ఏసీపీ రామానుజం మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1550 బైండోవర్ కేసులు నమోదు చేశామని, వారిపై రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు పూచీకత్తు ఉందని, ఎట్టి పరిస్థితుల్లో లిమిట్స్ దాటితే నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 36 గ్రామాల్లో 81 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించామన్నారు. డిజిటల్ లావాదేవీలపై ఎక్కువగా దృష్టి సారించామని, ఒకేరోజు ఒకే ఖాతా నుంచి 30 నుంచి 40 డిజిటల్ లావాదేవీలు జరిగితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో రెవెన్యూ, పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి

## కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి వచ్చా

### ఎంపీ బండి పార్థసారథిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

సత్తుపల్లి రూరల్, నవంబర్ 26: బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని, ఆయన పిలుపుమేరకు ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు తాను ఆకర్షితుడినయ్యానన్నారు. బీఆర్‌ఎస్‌తోనే కడ వరకు తన ప్రయాణం కొనసాగుతుందన్నారు. ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుస్తారని, తర్వాత ఆయనతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు.

**ఎంపీ బండి చేయూత**

సత్తుపల్లి టౌన్, నవంబర్ 26: బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సత్తుపల్లికి చెందిన పాత్రికేయుడు కొవ్వూరు సాంబశివరావు వైద్యఖర్చులు భరిస్తానని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం సత్తుపల్లిలో ఆయన ఏర్పాటుచేసిన 'మీట్ ద ప్రెస్'లో ప్రెస్‌క్లబ్ సభ్యులు సాంబశివరావు ఆరోగ్య పరిస్థితిని బండికి వివరించారు. స్పందించిన ఆయన సాంబశివరావు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి వైద్యానికి అయ్యే ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు. పార్థసారథిరెడ్డికి ప్రెస్‌క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సండ్రకు టీడీపీ మద్దతు



సండ్రతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

సత్తుపల్లి టౌన్, నవంబర్ 26: సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు తమ మద్దతు తెలుపుతున్నామని టీడీసీ నాయకులు కోటి, వంశీ, కార్తీక్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మాధురి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన టీడీపీ సమావేశంలో వారు మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేయమని చెప్పలేదని, అందుకే మద్దతు ఇస్తున్నామన్నారు.

## పెద్దలక్ష్మికి నివాళి అర్పించిన బీఆర్‌ఎస్ నాయకులు

తల్లాడ, నవంబర్ 26: తల్లాడ గ్రామానికి చెందిన చల్లా పెద్దలక్ష్మి (52) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, నాయకులు పెద్దలక్ష్మి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో తల్లాడ ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, మండల కోఆప్షన్‌సభ్యుడు షేక్ యూసూబ్, వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు చల్లా నాగులు, చల్లా ఏడుకొండలు, పెరిక క్రాంతి, చల్లా నాని, మాజీ ఎంపీటీసీ తమ్మిశెట్టి శ్రీను, ఉన్నారు.